# 51. ఆడరమ్మ పాడరమ్మ

రాగం : ఖరహరప్రియ
V. 4-375
స్వర రచన: శ్రీ జి.బాలకృష్ణ ప్రసాద్

ఆడరమ్మ పాడరమ్మ అంగనలు చూడరమ్మ
వేడుక పరుషలెల్ల వీధి నుండరమ్మ ॥

అల్లదివో ఓగునూతుల ఔభళేశు పెద్దకోన
వెల్లిపాల నీటి జాలు వెడలే సోన
చల్లని మాకులనీడ సంగడి మేడలవాడ
ఎల్లగాగ నరసింహు డేగీ నింతితోడ ॥

సింగారపు మండపాల సింహాల మునిమందలు
అంగపు తెల్లగోపురము అదె మిన్నంద
చెంగట నాళువార్లు చేరి పన్నిద్దరు గొల్వ
సంగతి తా కొలువిచ్చీ జయనరసింహము ॥

కందువ శ్రీవేంకటేశు కల్యాణముల వేది
అందమై భూమికెల్ల ఆదికినాది
మందల పాలకొండ మలకు నట్టనడుమ
విందగు దాసుల తోడ విహరించీ దేవుడు ॥

***